

# నగరాల అభివృద్ధికి ఐఐటీలు అవసరం

## హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరాల సుస్థిర అభివృద్ధికి ఐఐటీలు ముందుకు రావాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీ ఎస్ రెడ్డి అన్నారు. స్థిరమైన అభివృద్ధికి ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, పరిశోధన, సంస్థలు ఉమ్మడి ప్రణాళికతో సాగాలని, ఈ ప్రయత్నంలో ఐఐటీలు తమ పరిజ్ఞానాన్ని, ఆలోచనలను పంచుకోవాలని పేర్కొన్నారు. "సస్టయినబుల్ అండ్ గ్రీన్ సిటీస్"పై శనివారం ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థులు, ప్రొఫెసర్లు నగరంలో సదస్సు నిర్వహించారు. పట్టణీకరణ దిశగా దేశమంతా వేగంగా అడుగులు వేస్తున్న ప్రస్తుత తరుణంలో నగరాలపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. నగరాలను పర్యావరణహితంగా, చిరకాలం మంచిగా ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి వర్చ్యువల్‌గా ప్రసంగించారు. సదస్సులో ప్రొఫెసర్ అశ్విన్ మహాలింగం, ప్రొఫెసర్ మనూ సంతానం, ప్రొఫెసర్ గీతాకృష్ణన్, ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థులైన పలువురు ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.